మంచి ఫలితాలు సాధించాలి

■ జిల్లా మానిటరింగ్ అధికారి నర్సయ్య

నిర్మల్‌అర్బన్ : ఉపాధ్యాయులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్న సెక్టోరియల్ శ్రీదేవి

సోన్, జనవరి 30 : పదో తరగతి ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా మానిటరింగ్ అధికారి నర్సయ్య పేర్కొన్నారు. మంగళవారం నిర్మల్ మండలంలోని రత్నాపూర్‌కాండ్లీ, కొండాపూర్ గ్రామాల్లోని జడ్పీ హెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలోల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేయాలన్నారు. నమూనా పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు పరీక్షల భయం తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మొబలైజేషన్ అధికారి ప్రవీణ్‌కుమార్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

నిర్మల్ అర్బన్, జనవరి 30 : పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సెక్టోరియల్ అధికారి శ్రీదేవి ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం నిర్మల్‌లోని అర్బన్ కేజీబీవీని సందర్శించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని విదుల్లో నిర్లక్ష్యం వహించవద్దని తెలిపారు.

లక్ష్మణచాంద : విద్యార్థుల్లో పఠన సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న సెక్టోరియల్ అధికారి నర్సయ్య

పాఠశాల సందర్శన

లక్ష్మణచాంద, జనవరి 30 : జిల్లా సెక్టోరియల్ అధికారి నర్సయ్య మంగళవారం మండలంలోని కనకాపూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఆయా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల్లో పఠన, లేఖన సామర్థ్యాన్ని పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో సీఆర్సీ సుధాకర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

వ్యాపారులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు

నిర్మల్ అర్బన్, జనవరి 30 : కూరగాయలు వ్యాపారులు కేటాయించిన స్థలంలోనే విక్రయాలు జరపాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంధ్రత్ ఈశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం నిర్మల్‌లోని చైన్‌గేట్ ప్రాంతంలోని గాంధీ కూరగాయల మార్కెట్‌ను మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా విక్రయాలు చేపట్టవద్దని సూచించారు. రహదారిపైకి వచ్చి విక్రయాలు చేపడితే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డీఈ జాదవ్ సంతోష్, శానిటరి ఇన్‌స్పెక్టర్ దేవీదాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం

ఖానాపూర్, జనవరి 30 : ఖానాపూర్ (విద్యానగర్-2) పద్మశాలీ సంఘం కార్యవర్గాన్ని సభ్యులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎనుగందుల నారాయణ, అధ్య క్షుడిగా వడ్లకొండ రాజన్న, ప్రధాన కార్యదర్శిగా మామిడాల రమేశ్, కోశాధికారిగా వడ్లకొండ భూమన్న, ఉపాధ్యక్షులుగా రాజు, రవి, ప్రభాకార్, ఎనుగందుల రవి, సంయుక్త కార్యదర్శిగా రమేశ్, లక్ష్మణ్, సలహాదారులుగా నరేందర్, రాంచందర్, రాజేశ్వర్, రమణయ్య, కన్నయ్య, శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా పోశెట్టిని ఎన్నుకున్నారు. మున్సిపల్ చైర్మన్ రాజేందర్, సభ్యులు నారాయణ, రమేశ్ పాల్గొన్నారు.

వార్షికోత్సవానికి రావాలని ఎస్పీకి ఆహ్వానం

ఖానాపూర్, జనవరి 30 : ఖానాపూర్ లోని వీరాంజనేయ శివసాయిబాబా ఆలయ 27వ వార్షికోత్సవానికి రావాలని కోరుతూ జిల్లా ఎస్పీ జానకీ షర్మిలకు మంగళవారం ఆహ్వానపత్రికను నాయకులు అందించారు. వచ్చే నెల 5 నుంచి 12 వరకు నిర్వహించనున్న పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆమెకు కోరారు. మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, నాయకులు ప్రదీప్, కిశోర్, రాజేశ్వర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్పీకి ఆహ్వానపత్రికను అందజేస్తున్న నాయకులు

విద్యార్థుల క్షేత్ర పర్యటన

భైంసా, జనవరి 30 : భైంసాలోని సరస్వతీ శిశు మందిర్ గుజిరిగల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులు మంగళవారం క్షేత్ర పర్యటనలో భాగంగా గడ్డెన్నవాగు ప్రాజెక్టు సమీపంలో గల పంట చేన్లకు వెళ్లి సేంద్రియ వ్యవసాయంపై అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు గంగాధర్, యువత రైతు రాహుల్, తదితరులు ఉన్నారు.

వ్యవసాయ క్షేత్రంలో విద్యార్థులు

కాలువల పరిశీలించిన జడ్పీటీసీ

కాలువను పరిశీలిస్తున్న జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు

సారంగాపూర్, జనవరి 30 : మండలంలోని స్వర్ణ ప్రాజెక్టు కాలువలను మంగళవారం జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. స్వర్ణ ప్రాజెక్టు ద్వారా వారం నుంచి దిగువన గొడిసెరా, వంజర్,బీరవెల్లి వరకు ఉన్న చెక్‌డ్యామ్‌ల్లో వేసవికాలం వరకు నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వాగులో రజకులు బట్టలు ఉతికేందుకు, పశువులకు నీళ్లు తాగేందుకు నీరు లేకపోవడంతో వాగులు ఎండిపోతున్నాయని వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు. సర్పంచ్ రవీందర్‌రెడ్డి, నాయకులు దశరథ్ రాజేశ్వర్, మైనార్టీ నాయకులు మసిరొద్దీన్, మాజీ సర్పంచ్ ఎల్లన్న, తదితరులున్నారు.

ఘనంగా ఎల్వి ఊర పండుగ

తానూర్, జనవరి, 30 : మండలంలోని ఎల్వి గ్రామంలో గ్రామస్తులు ఊర పండగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న దేవతామూర్తులకు మహిళలు డప్పు చప్పుళ్ల మధ్య బోనాలతో బయలు దేరి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లక్ష్మీబాయి పోతారెడ్డి, ఎంపీటీసీ పద్మ సుదర్శన్‌రెడ్డి, గ్రామ పెద్దలు గంగాధర్ పటేల్, చిన్నరెడ్డి, కృష్ణ, బాపురావు, గణేశ్, విష్ణువర్ధన్‌రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

బోనాలతో వెళ్తున్న మహిళలు

భాషా నైపుణ్యం పెంపొందించుకోవాలి

ఉపన్యాసం ఇస్తున్న డా. సంపత్‌కుమార్

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 30 : విద్యార్థులు భాషా నైపుణ్యం పెంపొందించుకునేందుకు న్యూస్‌పేపర్లు, కథలు ఉపయోగపడతాయని ప్రముఖ రచయిత డా. సంపత్‌కుమార్ పేర్కొన్నారు. నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన కథా వస్తువులు-సమకాలీనత అనే అంశం పై విస్తృత ఉపన్యాసం చేశారు. భాషా నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు ఉదాహరణలతో వివరించారు. ఈ సందర్భంగా ఆయనను అధ్యాపకులు సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. భీమారావు, టీ నర్సయ్య, రవికుమార్, డా. ఎం. శంకర్, డా. రజిత, డా. రంజిత్‌కుమార్, డా.పీజీరెడ్డి, డా. అజయ్‌నరేందర్ రవిందర్, దిలీప్‌కుమార్, ఆఫ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

ముధోల్, జనవరి 30 : గ్రామంలో సైతం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ సాయికిరణ్ సూచించారు. మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో అంజనీపుత్ర రైస్‌మిల్లులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల ద్వారా నిఘా పటిష్టంగా ఉంటుందని పేర్కొన్నారు. చింతకుంట మాజీ సర్పంచ్ నరేందర్ రాథోడ్ ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

దస్తురాబాద్, జనవరి 30 : పొలం వద్ద అనుమానాస్పద స్థితిలో పెంద్రం సుంగు (45)గోండు మృతి చెందిన ఘటన మండలంలోని మల్లాపూర్ గోండు గూడెంలో జరిగింది. ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం సాయంత్రం సుంగును తన పొలంలో నీరు పారించేందుకు ముత్తే పెద్ద సత్తయ్య తీసుకెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి రాకపోయే సరికి సుంగుకు భార్య ఫోన్ చేసినా కలువలేదు. మంగళవారం ఉదయం సత్తయ్య పొలం వైపు సుంగు భార్య ఆచూకీ కనుక్కునేందుకు వెళ్తుండగా పొలం మడిలో మృతి చెంది ఉన్నాడు. కాగా సుంగు చిన్న చిన్నగా కరెంట్ పని చేస్తాడు. మూడు రోజుల క్రితం సత్తయ్య మోటరును బాగు చేశాడు. ప్రమాదశాత్తు మడిలో పడి పోయి చనిపోయాడా.. లేక విద్యుత్ షాక్‌తో మృతి చెందడా అని భార్య, కుటుంబీకులు అను మానం వ్యక్తం చేస్తున్నారని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు భార్య ఇచ్చిన మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి.

నేడు మండల సమావేశం

లక్ష్మణచాంద, జనవరి 30 : బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శేఖర్ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలి

మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్

భైంసా, జనవరి 30 : భైంసాలోని గోపాల్ రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ టూ కార్పొరేట్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని సూచించారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్‌లో భాగంగా అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఏ సంస్థలోనైనా రాణించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ అత్యవసరమని పేర్కొన్నారు. టాస్క్ కోఆర్డి నేటర్ సుభాష్, మెంటర్ శ్రీనివాస్, అధ్యాప కులు గంగాధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా పడి డ్రైవర్ మృతి

మహ్మద్ అలీమ్ (ఫైల్)

భైంసా, జనవరి 30 : ఆటో అదుపుతప్పి బోల్తాపడిన ఘటనలో డ్రైవర్ మృతి చెందిన ఘటన భైంసా పట్టణంలో జరిగింది. పట్టణ ఎస్ఐ అమోస్ కథనం ప్రకారం.. భైంసాలోని ఓవైసీ నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ మహ్మద్ అలీమ్ (46) మంగళవారం స్థానిక పిప్రి కాలనీ నుంచి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకొని బస్టాండ్ వైపు వస్తుండగా ఖడ్డా హోటల్ వద్ద ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ అలీమ్ తలకు తీవ్ర గాయాలు కాగా ఆటోలో ప్రయాణిస్తున్న మహిళకు స్వల్పగాయాలయ్యాయి. స్థానికులు గమనించి అంబులెన్స్‌లో మహ్మద్ అలీమ్‌ను ఏరియా దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

కేసులను త్వరగా పరిష్కరించాలి

మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

సారంగాపూర్, జనవరి 30 : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లోని నిర్మల్ రూరల్ సీఐ శ్రీనివాస్ మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్ రికార్డులు, కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసులను త్వరగా పరిష్కరిం చాలని, పోలీసులు గస్తీ నిర్వహించాలని సూచించారు. ఎస్: కృష్ణసాగర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

శరవేగంగా ప్రహరీ నిర్మాణ పనులు

కొనసాగుతున్న ప్రహరీ నిర్మాణ పనులు

దస్తురాబాద్, జనవరి 30 : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రహరీ నిర్మాణ పనులను శరవేగంగా సాగుతున్నాయి. ఉపాధి హామీ పథకం కింద బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 40 లక్షలు మంజూరు చేసింది. ప్రస్తుతం ప్రహరీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధ్యాయుల సమావేశాన్ని జయప్రదం చేయండి

నిర్మల్ టౌన్, జనవరి 30: తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల శిఖరాగ్ర సమావేశాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాల్గొట్ కిషన్ తెలిపారు. మంగళవారం నిర్మల్ జిల్లాలోని వివిధ పాఠశాలలను సందర్శించారు. వచ్చే నెల 11న భద్రచలంలో నిర్వహించే ఉత్తమ ఉపాధ్యాయుల శిఖరాగ్ర సమావేశాల ప్రాధాన్యతను ఆయన వివరించారు. ఈ సమావేశానికి ఉపాధ్యాయులందరూ హాజరుకావాలని కోరారు. ఉమ్మడి జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులందరూ కూడా సమావేశానికి హాజరుకావాలన్నారు.

ఘన సన్మానం

నిర్మల్ టౌన్, జనవరి 30 : ఆదర్శ దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన చాకపెల్లి సురేందర్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి సత్యనారాయణగౌడ్ మంగళవారం సన్మానించారు. స్థానిక వశిష్ట పాఠశాలలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయనకు శాలువాతో సన్మానించారు. నాయకులు ప్రిన్సిపాల్ అఖిలేష్‌కుమార్, నాయకులు రియాజ్‌లు పాల్గొన్నారు.

3న జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్

నిర్మల్ అర్బన్, జనవరి 30 : పదో తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 3వ తేదీన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సోషల్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నకిరెడ్డి నారాయణ రెడ్డి, ఎస్ మధుసూదన్ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గురుకుల పాఠశాల, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలు, గురుకుల పాఠ శాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు సోషల్ టాలెంట్ టెస్టు రాయడానికి అర్హులు అని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు, ప్రశంసా పత్రాలను అందిస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8465003265, 9908945052 సంప్రదించాలని తెలిపారు.

జాతీయ పోటీలకు ఎంపిక

నిర్మల్ అర్బన్, జనవరి 30 : నిర్మల్ పట్టణంలోని భాష్యం పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న కుషల్ ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆట్య-పాట్య పోటీల్లో అత్యంత ప్రతిభ చూపిన జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ కౌశిక్ తెలిపారు. వచ్చే నెల 10-12 వరకు మహారాష్ట్రలో జరుగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారని పేర్కొన్నారు. కుషల్‌ను మంగళవారం పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్, అధ్యక్షుడు సుధాకర్, డైరెక్టర్ ప్రియా కపిల్, కోఆర్డినేటర్ స్వప్న అభినందించారు.

నిర్మల్ జిల్లా పేరును నిలబెట్టాలి

రాష్ట్ర స్థాయికి ఎంపికైన బాలికలజట్టు

నిర్మల్ అర్బన్, జనవరి 30 : రాష్ట్ర స్థాయి రబ్బీ పోటీల్లో రాణించి నిర్మల్ జిల్లా పేరును నిలబెట్టాలని నిర్మల్ జిల్లా రబ్బీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మార జీవన్ రెడ్డి, స్కూల్ గేమ్ ఫెడరేషన్ అధ్యక్షుడు రమణా రావు పేర్కొన్నారు. మంగళవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాలబాలికల జిల్లా స్థాయి ఎంపిక పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపిన బాలబాలికల జట్లను ఎంపిక చేశారు. వీరు ఫిబ్రవరి నెలలో 3, 4 తేదీల్లో యాదాద్రిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు. అనంతరం వీరిని అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శిభూమేశ్, పేటా కార్యదర్శి భోజన్న, బ్యాడ్మింటన్ కార్యదర్శి భూమన్న, సీనియర్ పీడీ రామారావు, వంశీ, శ్వేత, అలహాస్, సురేశ్, సహదేవ్, ముఖేశ్ తదితరులున్నారు.

కుష్టువ్యాధిపై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు

భైంసాటౌన్, జనవరి 30 : మండలంలోని దేగాం జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యారోగ్యశాఖ సిబ్బంది మాట్లాడుతూ కుష్టువ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి చికిత్స అందిస్తే సులభంగా నివారించవచ్చని తెలిపారు. కుష్టువ్యాధి వంశపారంపర్యంగా రాదని సీహెచ్‌వో సుమయ, హెల్త్ అసిస్టెంట్ ఇందిరా తెలిపారు. గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్ ఎం విశ్వనాథ్, సర్పంచ్ బొబ్బిలి శ్రీనివాస్, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చడంలో మోదీ విఫలం

పెంబి, జనవరి 30 : ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో విఫలమయ్యారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డాకుర్ తిరుపతి ఆరోపించారు. మంగళవారం మండలంలోని మందపల్లి గ్రామంలో ఫిబ్రవరి 16 నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు నూత్ కుమార్, తోడసం శంభు తదితరులు పాల్గొన్నారు.

జీపీ వర్కర్లను పర్మనెంట్ చేయాలి

దస్తురాబాద్, జనవరి 30 : కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ వర్కర్లను వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో కార్మికులతో కలిసి ఆయన ఎంపీవో అనిల్ కుమార్‌కు వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పీఆర్సీ నివేదిక ప్రకారం కనీసం వేతనం రూ 1,9000లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రధాని మోదీ అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాన్ని వ్యతిరేకించాలని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు పోతు శ్రీనివాస్, కార్యదర్శి నర్సయ్య,నాయకులు రాజేందర్, రవి, మొగిలి, బోరమ్మ, నర్సయ్య, శేఖర్, సతీశ్, అనిత, విజయ్ పాల్గొన్నారు.

లక్ష్యంతో చదువుకోవాలి

భైంసా, జనవరి 30 : విద్యార్థులు ఒక లక్ష్యంతో చదువుకోవాలని మానసిక వైద్య నిపుణులు అల్లాడి సురేశ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం భైంసాలోని మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా చదువుకుంటూ ముందుకు సాగాలన్నారు. వైద్యులు ఖలీమోద్దీన్, కమ్లేశ్, నరేశ్, డా. గంగన్న, అధ్యాపకులు సాయినాథ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

బాసర, జనవరి 30 : బాసర సరస్వతీ అమ్మవారి ఆలయ హుండీని మంగళవారం ఆలయ అధికారులు లెక్కింపు నిర్వహించారు. 77 రోజుల పాటు అమ్మ వారికి భక్తులు సమర్పించిన నగదు రూ. 84లక్షల 70వేల 278లు, మిశ్రమ బంగారం 142 గ్రాములు, మిశ్రమ వెండి 4కేజీల 640 గ్రాములు, విదేశీ కరెన్సీ 114 నోట్లు సమకూరినట్లు ఈవో విజయరామారావు తెలిపారు.

ప్రయోగాత్మక విద్య అవసరం

నిర్మల్ అర్బన్, జనవరి 30 : విద్యార్థులకు ప్రయోగాత్మక విద్య ఎంతో అవసరమని మంజులాపూర్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సిద్ద పద్మ అన్నారు. మంగళవారం పాఠశాలలో అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రయోగాలను నిర్వహించారు. సంచార ప్రయోగశాల ఉపాధ్యాయురాలు కల్యాణి విద్యార్థులకు ప్రాక్టికల్ ప్రాదాన్యతలను వివరించారు. సైన్స్ ఉపాధ్యాయురాలు లక్ష్మీ, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

సీసీఐ కొనుగోళ్లు బంద్

భైంసా, జనవరి 30 : భైంసాలో ఫిబ్రవరి 1 నుంచి 4వ తేదీ వరకు సీసీ పత్తి కొనుగోళ్లు తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు మార్కెట్ కార్యదర్శి అడెల్లు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. మిల్లుల్లో పత్తి నిల్వలు ఎక్కువగా ఉన్నందున ఈ కొనుగోళ్లు నిలిపివేస్తామని పేర్కొన్నారు.